**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ అంశములపై నిర్ణయము కొరకు ది.12-01-2011 న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

నగరపాలక సంస్థ కార్యాలయము — సెక్రటరీ ఇన్‌చార్జి,
విజయవాడ, తేది.11-01-2011 — విజయవాడ నగరపాలక సంస్థ

1/22- ది.23-12-2010న జరిగిన తీర్మానములను ధృవపరచుట గురించి.

2/23 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్‌డోర్ ప్రకటనల పన్ను ద్వారా హెచ్చు ఆదాయం పొందుటకు గాను ప్రయివేటు సంస్థలకు అవుట్ డోర్ ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును టెండర్-కం-ఆక్షన్ ద్వారా 1.12.2007 నుండి 30.11.2010 3 సంవత్సరములకు ప్రతి సంవత్సరము 15 శాతం పెంపుదలపై M/s. సుప్రా యాడ్స్ వారికి అప్పగించడమైనది.

మెసర్స్ సుప్రాయాడ్స్ వారికి కేటాయించిన ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కు ది.30.11.2010తో ముగిసినది.

తిరిగి ది.1.12.2010 నుండి 30.11.2013 వరకు అనగా 3 సంవత్సరముల పాటు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కులను కేటాయించుటకుగాను టెండర్-కం-వేలము నోటీసు ది.3.12.2010న ఈనాడు మరియు డక్కన్ క్రానికల్ దినపత్రికలలో ప్రకటన జారీ చేయడమైనది. సదరు ప్రకటన ద్వారా అన్ని రకముల అవుట్‌డోర్ ప్రకటనలపై అనగా హోర్డింగ్స్, వాల్ పెయింటింగ్స్, యూనిపోల్స్, వాల్ పోస్టర్స్, ఆర్చెస్, గ్లోసైన్ బోర్డులు మొదలయిన వాటిపై (ఆర్టీసీ బస్‌లపై మరియు ప్రభుత్వం ఇచ్చిన టాక్స్ హాలిడేస్ ప్రకటనలు మినహాయించడమైనది) కలిపి నగరపాలక సంస్థ పరిధిలో ప్రకటనల పన్ను కనీస వేలం పాట విలువ రూ.5.27 కోట్లుగా నిర్ణయించి మిగిలిన రెండు సంవత్సరములకు ప్రతి సంవత్సరము 15 శాతం అధనముగా చెల్లించు పద్ధతిపై ఈ క్రింద తెలిపిన షెడ్యూలు ప్రకారాం టెండర్-కం-వేలం నిర్వహించుటకు నోటీసు జారీ చేయడమైనది.

| | | |
|---|---|---|
| 1. టెండర్ షెడ్యూల్ అమ్మకం | .. | 3.12.10 నుండి 9.12.10 వరకు |
| 2. టెండర్స్ సమర్పించు చివరి తేది | .. | 18.12.10 3.00 P.M. |
| 3. టెక్నికల్ బిడ్స్ తెరచు తేది | .. | 28.12.10 4.00 P.M |
| 4. ఆక్షన్ | .. | 29.12.10 3.00 P.M |
| 5. ఫైనాన్సియల్ బిడ్స్ తెరచు తేది | .. | 29.12.10 ఆక్షన్ నిర్వహణ తదుపరి |

సదరు టెండర్-కం-వేలము నిర్వహించి నివేధిక సమర్పించుటకు ఈ క్రింద తెలిపిన అధికారులతో కమిటీని వేయడమైనది.

1) అధనపు కమీషనరు (జనరల్)
2) ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్
3) అధనపు కమీషనరు (ప్రాజెక్ట్స్)
4) సూపరింటెండింగ్ ఇంజనీరు-1
5) డిప్యూటీ కమీషనర్ (ఆర్)
6) సిటీప్లానర్ (కన్వీనర్)
7) అసిస్టెంట్ సిటీప్లానర్-1

టెండర్ షెడ్యూల్ ప్రకారం సదరు కమిటీ ది.28.12.10న టెక్నికల్ బిడ్స్ తెరువగా ఈ క్రింద తెలిపిన వారు 3 టెండర్స్ సమర్పించడమైనది.

1) G.రమేష్,సైనాOOH, లబ్బీపేట, విజయవాడ.
2) ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్, గవర్నర్‌పేట, విజయవాడ.

3) సుప్రా యాడ్స్, గవర్నర్‌పేట, విజయవాడ.

కమిటీ వారు సదరు మూడు బిడ్స్ పరిశీలించగా M/s. సుప్రాయాడ్స్ వారు టెండర్ నిబంధన ప్రకారం 20 కోట్ల టర్నోవర్ లేదు మరియు ఎక్స్‌పీరియన్స్ సమర్పించియుండలేదు. M/s. సైనాOOH వారు చట్ట ప్రకారం M/s. ప్రకాష్ ఆర్ట్స్ వారితో వున్న MOU సమర్పించియుండలేదు. సదరు రెండు సంస్థలు టెక్నికల్‌గా అర్హత లేనందున ఆక్షన్‌లో పాల్గొనుటకు మరియు ఫైనాన్సియల్ బిడ్ ఓపెన్‌కు అర్హత లేదు. M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు టెండర్ షెడ్యూల్ ప్రకారం అన్ని రికార్డులు సమర్పించినందున ఫైనాన్సియల్ బిడ్ ఓపెన్‌కు అర్హత పొందియున్నారు. ది.29.12.2010న ఫైనాన్సియల్ బిడ్ ఓపెన్ చేయుటకు ముందు కమిటీ ముందు M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు రూ.5.28 కోట్లకు బిడ్ నగదు ఆఫర్ చేసివున్నారు. ఫైనాన్షియల్ బిడ్స్ ఓపెన్ చేయగా M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు రూ.5.31999 కోట్లకు బిడ్ వేసి వున్నారు. దీన్పై కమిటీ వారు M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారితో సంప్రదింపులు జరుపుటకు నిర్ణయించివున్నారు.

ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారి నిర్ణయం ప్రకారం ది.5.1.11న M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారితో సంప్రదింపులు జరిపి బిడ్ నగదు రూ.5.54 కోట్లుగా నిర్ణయించడమైనది. దాని ప్రకారం మిగిలిన రెండు సంవత్సరములకు ప్రతి సంవత్సరం 15 శాతం పెంపుదలపై ప్రకటనల పన్నుచెల్లించవలసివున్నది.

పై నిర్ణయం ప్రకారం M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు టెండర్ షెడ్యూలు ప్రకారం ప్రకటనల పన్ను క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు ఈ క్రింద తెలిపిన విధంగా 2010 నుండి 2013 వరకు (ది. 1.12.2010 నుండి 30.11.2013 వరకు) చెల్లించవలసివున్నది.

| సంవత్సరము | డిమాండ్ (రూ.) |
|---|---|
| 1.12.10 నుండి 30.11.11 | 5,54,00,000-00 |
| 1.12.11 నుండి 30.11.12 | 6,37,10,000-00 |
| 1.12.12 నుండి 30.11.13 | 7,32,66,500-00 |

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రకటనల పన్ను వసూలు చేయుటకు ది.3.12.10న జారీచేసిన టెండర్ ప్రకటన లోని నియమ నిబంధనల ప్రకారం మరియు కమిటీ వారు, ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారి నిర్ణయం ప్రకారం M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారితో జరిపిన సంప్రదింపుల ప్రకారం ప్రకటనల పన్ను బిడ్ నగదు రూ.5.54 కోట్లుగా మిగిలిన రెండు సంవత్సరములకు ప్రతి సంవత్సరము 15 శాతం పెంపుదలపై విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లించుటకు గాను M/s. ప్రకాష్ ఆర్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు 3 సంవత్సరములపాటు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కు కల్పించుటకు కౌన్సిల్ వారు నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-163030/10)

3/24- Nil

4/25- గౌరవనీయులయిన మాజీ మేయరు గారు నెం.31/17 ది.6.4.10 గల నోటులో 21వ డివిజన్ నందు గల పోలీస్ కంట్రోల్ రూం సర్కిల్‌నకు ఎదురుగా గల ఫ్లైఓవర్ మొదటి, కుడి ప్రక్కన గల ఐలాండ్ గ్రీనరీ ముందు దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి పూర్తి సైజు విగ్రహము ఏర్పాటు చేయుటకు సదరు ఐలాండ్ గ్రీనరీ ముందు భాగమున స్థలము కేటాయించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది విగ్రాహాల ఏర్పాటుకు అనుమతి కొరకు ప్రభుత్వంవారి ఉత్తర్వులు నెం.55 ది.8.4.03 ప్రకారం జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన గల విగ్రహ కమిటీ ఆమోదం పొందవలసివున్నది.

గౌ. మాజీ మేయరు గారు కోరిన విధంగా 21వ డివిజన్ పోలీస్ కంట్రోల్ రూం సర్కిల్ ఎదురుగా గల ఫ్లైఓవర్ బ్రిడ్జి మొదలు కుడిప్రక్కన గల గ్రీనరీ ఐలాండ్ నందు కీ.శే.డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి పూర్తిసైజు విగ్రహం ఏర్పాటుకు గాను ఆమోదం కొరకు జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపుటకు కౌన్సిల్ వారి ముందుంచగా కౌన్సిల్ వారు నెం.11 ది.16.4.10గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు. సదరు తీర్మానం ప్రకారం విగ్రహం ఏర్పాటుకు జిల్లా కలెక్టరు గారికి ది.13.5.10న లేఖ వ్రాయబడినది. జిల్లా కలెక్టరు గారినుండి ఉత్తర్వులు ఏమియూ వచ్చియుండలేదు.

ఇలా వుండగా ది.6.1.2011 గల లేఖలో శ్రీ L.రాజగోపాల్ M.P. గారు సదరు విగ్రహంను పైన పేర్కొన్న ప్రదేశంలో మార్పు చేయుటకు, సదరు విగ్రహాన్ని ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువన మధ్యలో వున్న ఐలాండ్ నందు అనుమతించవలసినదిగా కోరివున్నారు.

కావున శ్రీ L.రాజగోపాల్, M.P. గారు కోరిన విధంగా కీ.శే. డా॥వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారి విగ్రహాన్ని ఫ్లైఓవర్ బ్రిడ్జి మొదలు కుడి ప్రక్కన గల గ్రీనరీ ఐలాండ్ నుండి మార్పు చేసి ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువన మధ్యలో వున్న ఐలాండ్ నందు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ వుంచిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి.జి1-117538/10)

5/26- శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ డివిజన్ మాజీ కార్పోరేటర్ గారు తన ప్రతిపాదనలో కార్పోరేషన్ పరిధిలో ఏర్పాటు చేయుచున్న సెల్‌టవర్స్ వారు లక్షలాది రూపాయల వ్యాపారము చేసుకొనుచూ కార్పోరేషన్ వారికి ఒక్క పైసా కూడా టాక్స్ చెల్లించుటలేదని, ఈ విషయంపై చర్చించి కార్పోరేషన్ ఆదాయం వచ్చునట్లు తీర్మానించవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

ఇందుపై కార్పోరేషన్ వారు నెం.58 ది.29.6.09 గల తీర్మానంలో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

ఇందుపై తెలియచేయునది, ప్రభుత్వం వారు నెం.183 ది.27.2.08 గల ఉత్తర్వులలో అన్ని సెల్‌టవర్స్ వారు తాము ఏర్పాటు చేయు కొత్త మరియు పాత సెల్‌టవర్స్‌కి స్థానిక సంస్థలనుండి అనుమతి తీసుకొనవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

నగరంలో ఏర్పాటు చేసిన సెల్‌టవర్స్‌పై విజయవాడ నగరపాలక సంస్థ ఎటువంటి ఫీజు వసూలు చేయుటలేదు. నగరంలో అనేక భవనములపై మరియు నేలపై సెల్‌టవర్స్ చాలా సంవత్సరముల క్రితమే ఏర్పాటు చేయబడినవి. నగరంలో మొత్తం వివిధ కంపెనీల సెల్‌టవర్స్ షుమారు 221 వున్నవి.

విశాఖపట్టణం నగరపాలక సంస్థ వారు కౌన్సిల్ తీర్మానం నెం.249/09 ది.25.6.09 గల తీర్మానం ద్వారా రూఫ్‌టాఫ్ సెల్‌టవర్స్‌కి రూ.50,000/-లను నేలమీద ఏర్పాటు చేయు సెల్‌టవర్స్‌కి రూ.1,00,000/- వసూలు చేయుటకు ప్రతి సంవత్సరం రూ.10,000/- సెల్‌టవర్ వారి నుండి వసూలు చేయుటకు తీర్మానం ఆమోదించియున్నారు. తదుపరి హైకోర్టు వారి W.P. No.23094/09, W.P..P.No.2998/09 తేది 29.10.09 లోని ఆదేశములు అనుసరించి రూ.25,000/- మాత్రమే స్క్రూటినీ ఫీజులు వసూలు చేయుచున్నారు. గుంటూరు నగరపాలక సంస్థ వారు తమ కౌన్సిల్ తీర్మానం నెం.70/653 ది.24.9.09లో రూ.25,000/- లను ధరఖాస్తుతో పాటు స్క్రూటినీ ఫీజుగా వసూలు చేయుటకు మరియు రూ.6,000/-లను భవన యజమాని నుండి సంవత్సరమునకు వసూలు చేయుటకు తీర్మానం ఆమోదించియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటికే అనేక సెల్‌టవర్స్ భవనాలపైన నేలపైన ఏర్పాటు చేసియున్నారు. విశాఖ పట్టణం నగరపాలక సంస్థ మరియు గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ వారు ఇప్పటికే సెల్‌టవర్స్ వారి వద్ద నుండి ఫీజు వసూలు చేస్తున్నందున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన మరియు కొత్తగా ఏర్పాటు చేయు రూఫ్‌టాప్ సెల్‌టవర్స్‌కి మరియు నేలపై ఏర్పాటు చేసిన వాటికి రూ.25,000/-లను వసూలు చేయుటకు ప్రతి సంవత్సరము రెన్యువల్ ఫీజు క్రింద రూ.6,000/-లను వసూలు చేయుటకు దీనిపై తగు నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

మరియు కమీషనర్ గారు ది. 7.10.10 నందు BSNL వారికి ఇచ్చిన సెల్‌టవర్స్ అనుమతిని ధృవీకరించుటకు కోరడమైనది.
(ఆర్.సి.జి7-138080/09)

6/27- విజయవాడ నగరాన్ని ఓపెన్ డెఫికేషన్ మరియు ఓపెన్ యూరినేషన్ ఫ్రీ ప్రక్రియ అమలు చేయుట అవసరమై ఉన్నది మరియు గౌరవ ముఖ్యమంత్రి గారు 100 రోజులు అభివృద్ధి కార్యక్రమములలో భాగంగా విజయవాడ నగరములో ఓపెన్ డెఫికేషన్ జరుగుచున్న యీ దిగువ 12 ప్రాంతములందు మరియు అవసరమైన అదనపు ప్రాంతాలలో ఓపెన్ డెఫికేషన్ మరియు ఓపెన్ యురినేషన్ ప్రక్రియ అరికట్ట వలసియున్నది. అందుకు గాను ఆయా ప్రాంతాలలో ఆడవారికి మరియు మగవారికి ఒక్కొక్క వాటర్ క్లోజెట్ ఉండు విధముగాను మరియు ఆడ

వారికి-1, మగ వారికి -2 యూరినల్స్ ఉండు విధముగా మోడరన్ టాయిలెట్స్ నిర్మించవలసిన అవసరము ఉన్నది.

| వరుస నెం. | శానిటరి డివిజన్ నెం. | నిర్మించతలపెట్టిన ప్రాంతము |
|---|---|---|
| 1 | 22 | PWD గ్రౌండు బస్‌స్టాఫ్ ప్రక్కన |
| 2 | 33 | కృష్ణలంక ఫైర్‌స్టేషన్ ఉడా పార్కు ప్రక్కన |
| 3 | 32A | ఈనాడు ముందు, బస్‌స్టాఫ్ దగ్గర |
| 4 | 28 | కొత్త గవర్నమెంటు ఆస్పటల్ మూల |
| 5 | 18 | లెనిన్ సెంటర్ బ్రిడ్జ్ ప్రక్కన, అలంకార్ ముందు |
| 6 | 14 | సింగ్ నగర్ ఫ్లైవోవర్ బ్రిడ్జి, బస్‌స్టాప్ ప్రక్కన |
| 7 | 12 | సింగ్ నగర్ ఫ్లైవోవర్ బ్రిడ్జి, దేవి పాస్ట్‌ఫుడ్ ముందు |
| 8 | 10 | కింగ్‌ప్లాజా హోటల్ ముందు, వించిపేట |
| 9 | 10 | వస్త్రలత బిల్డింగ్ ఎగ్జిస్టింగ్ యూరినల్ బ్లాకు, స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా ముందు |
| 10 | 6 | ఎగ్జిస్టింగ్ యూరినల్ బ్లాకు, బస్‌స్టాప్ నౌరంగం సెంటర్ |
| 11 | 4 | ఎగ్జిస్టింగ్ యూరినల్ బ్లాకు, నాగమ్మసత్రం, మిల్క్‌ప్రాజెక్టు |
| 12 | 4 | మిల్క్ ప్రాజెక్టు ఫ్లైవోవర్ బ్రిడ్జి ప్రారంభము |

పై ప్రాంతాలలో మోడరన్ టాయిలెట్స్ బి.ఓ.టి పద్ధతిపై నిర్మించ తలపెట్టడమైనది సదరు టాయిలెట్స్ కాంప్లెక్సు నిర్మాణ ప్రక్రియను బి.ఓ.టి పద్ధతిపై కేటాయించుటకు అవసరమగు అన్ని చర్యలు తీసుకొను అధికారమును కమీషనరు గారికి యిచ్చుటకు కౌన్సిల్ వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవటమైనది. (Rc.F13-101465/2011)

7/28- శ్రీ సి.హెచ్.బాబూరావు, మాజీ కార్పోరేటర్ మరియు శ్రీ R.రఘు గారు జిల్లా కలెక్టరు గారికి సమర్పించిన ధరఖాస్తులో C.K.రెడ్డి రోడ్డు, పాత ఆంధ్రప్రభ అఫీసు వద్ద 41వ డివిజన్‌లో వున్న ఆక్రమణదారులకు ఇళ్ళు నిర్మించవలసినదిగా కోరివున్నారు.

ఇందుపై తెలియచేయునది, C.K.రెడ్డి రోడ్డులో ఇరిగేషన్ శాఖ వారి స్థలమును ఆక్రమించుకుని 100 కుటుంబాల వారు షుమారు 30 సంవత్సరముల నుండి నివశించుచున్నారు. వారు ఆక్రమించుకున్న స్థలము వీస్తీర్ణము మొత్తం 1356 చ.గలు. స్థలము ఇరిగేషన్ శాఖ వారిది. సదరు స్థలములో ఇళ్ళు నిర్మించవలెనన్న సదరు స్థలమును ఇరిగేషన్ శాఖ వారు నగరపాలక సంస్థకు అప్పగించవలసివున్నది.

కమీషనరు గారు సదరు నివాసితులతో సంప్రదింపులు జరుపగా వారు వడ్రంగి పనిచేసుకొనుటకు అదే స్థలములో ఏర్పాటు చేసి వారి నివాసముల కొరకు జక్కంపూడి గృహ సముదాయములో గృహములు కేటాయించినచో వారు ఆక్రమణలు తొలగించుటకు అంగీకరించియున్నారు.

కావున సదరు ఆక్రమణలను తొలగించి అదే స్థలములో వారికి Wood Market ఏర్పాటు చేయుటకు మరియు సదరు ఆక్రమణదారులకు జక్కంపూడి గృహ సముదాయములో గృహములు కేటాయించుటకు కౌన్సిలు వారి నిర్ణయం కోరడమైనది.
(ఆర్.సి.జి1-167371/10)

8/29- భారత ప్రభుత్వం వారు దేశము నందలి పలు పట్టణములను మురికివాడల రహిత నగరములుగా అభివృద్ధి పరచుటకు గాను రాజీవ్ ఆవాస్ యోజన (RAY) పధకమును ప్రవేశ పెట్టియున్నారు. సదరు పథకమును విజయవాడ నగరమునందు మొదటి దశలో అమలు పరచుటకు గాను భారత ప్రభుత్వం వారు ఆమోదము తెలిపినారు. ఈ పథకము విజయవాడ నగరమునందు అమలు పరచుటకు గాను భౌగోళిక సమాచార పద్ధతి అనుసరించి మురికివాడల రహిత నగర అభివృద్ధి ప్రణాళిక(SFCDP) మరియు డిటైల్డ్ ప్రోజెక్ట్ రిపోర్ట్(DPR) లు తయారు చేసి భారత ప్రభుత్వం వారి నుండి ఆమోదము పొందవలసి వున్నది.

భౌగోళిక సమాచార పద్ధతి(GIS) అనుసరించి మురికివాడల రహిత నగర అభివృద్ధి ప్రణాళిక (SFCDP) మరియు డిటైల్డ్ ప్రోజెక్ట్ రిపోర్ట్(DPR)లు తయారు చేయుటకు గాను టెండర్లు పిలవడమైనవి.

సదరు పని కొర్కై ఎనిమిది మంది కన్సల్‌టెంట్లు ధరకాస్తు చేసియున్నారు. టెండరునందు తెలుపబడిన కనీస అర్హతలను బట్టి ముగ్గురు కన్సల్‌టెంట్లకు ఆర్.యఫ్.పి. లను ఇవ్వడమైనది. పూరించబడిన ఆర్.యఫ్.పి. లు ఈ క్రింద తెలుపబడిన కన్సల్‌టెంట్లు సమర్పించి యున్నరు.

1) M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad.
2) M/S. CRAPHTS Consultants India Pvt. Ltd., Faridabad.

కన్సల్‌టెంట్లు సమర్పించిన ఆర్.యఫ్.పి. నందలి సాంకేతిక మరియు ఆర్థిక ప్రతిపాదనలను పరిశీలించి వారి వారి అర్హతలకు కేటాయించిన మార్కులనుబట్టి ఎవాల్యుయేషన్ స్టేట్‌మెంట్ తయారు చేయడమైనది. పాల్గొనబడిన కన్సల్‌టెంట్లు ఈ క్రింద విధముగా మార్కులు పొంది యున్నారు.

| Sl. No | Name of the firm | Technical Evaluation | Financial Evaluation | Final score |
|---|---|---|---|---|
| 1. | M/s NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad | 70 | 100 | 70 x 0.8 + 100 x 0.2 = 76.00 |
| 2. | M/s CRAPHTS Consultants India Pvt. Ltd., Faridabad | 60 | 90 | 60 x 0.8 + 90 x 0.2 = 66.00 |

పైన వివరించిన ఎవాల్యుయేషన్ స్టేట్‌మెంట్ ప్రకారము M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad. వారు 76 మార్కులతో అధిక స్కోరు పొందినారు. టెండరు కమిటీ వారు ది.20-11-2010 నాడు టెండర్లను మరియు వారు పొందిన మార్కులను పరిశీలించి తక్కువ కోట్ చేసిన కన్సల్‌టెంటు M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad. వారిని నెగోషియేషన్ కొర్కై పిలుచుటకు నిర్ణయించినారు. తదనుగుణంగా M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad. వారిని ది.30-11-2010. నాడు నెగోషియేషన్ కొరకు ఆహ్వానించడమైనది. M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad. వారితో నెగోషియేషన్ కొర్కై టెండర్ కమిటీ సమావేశము జరుపబడినది. ఈ సమావేశము నందు టెండర్ కమిటీ వారు M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారిని, వారు కోట్ చేసిన రేట్లను తగ్గించుటకై కోరినారు. టెండర్ కమిటీ వారు కోరిన కోరిక మేరకు M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారు, వారి కోట్ చేసిన రేట్లను ఈ క్రింది విధముగా తగ్గించుటకు అంగీకరించినారు.

| Sl. No | Name of Activities | Unit | Amount in figures | |
|---|---|---|---|---|
| | | | Quoted rate | Negotiated rate |
| 1 | Total Station Survey in all slums which includes the following:<br>i) Identification and mapping of all assessments, open sites, Government sites, Municipal sites, Land owner ship / Land status, house status, access to infrastructure.<br>ii) Identification and mapping of all existing infrastructure like water supply, UGD, drains, roads, Community halls ,Community toilets, Schools, Hospitals, Parks, Playgrounds etc.,<br>iii) All the above captured utilities will be integrated to digitized base map using GIS software in different layers for each component.<br>iv) All the above details should be as described in scope and TOR and as per guidelines of Ministry of HUPA & MEPMA, Hyderabad. | Per hact | 8,000/- | 1,000/- |
| 2 | Slum Socio economic Survey including details of slum and slum house holds, land status, demographic profile, housing status, economic status, occupation status, access to infrastructure etc., as per formats given by the Ministry of HUPA & MEPMA, Hyderabad. | HHs | 20/- | 20/- |
| 3 | MIS DATA which includes data entry of Slum Socio economic house hold survey data in MIS formats given by the Ministry of HUPA & MEPMA, Hyderabad, to enable to integrate same with digitized base map of the City/ Slums using GIS Software. | HHs | 25/- | 25/- |
| 4 | GIS–MIS Data Integration which includes integrating the prepared MIS data with digitized base map of the City / Slums in different layers by analyzing the data using GIS software as per the guide lines of Ministry of HUPA & MEPMA, Hyderabad | HHs | 10/- | 10/- |

| | | | | |
|---|---|---|---|---|
| 5 | Preparation of GIS based plan includes:<br>i) Procurement of Satellite Image CARTOSA I / II of Vijayawada city from NRSC/ISRO<br>ii) Preparing base map of the city and slums duly enabling to integrate the collected Total station data, House hold survey data and other parameter by analyzing with GIS software as per the guide lines of Ministry of HUPA & MEPMA, Hyderabad. | 1 Job | Nil | Nil |
| 6 | Preparation of Slum Free City Plan of Action for Vijayawada city as per template given by Ministry of the HUPA, GOI and including following.<br>i) Selection of suitable model for Housing as indicated in the Annexure duly consultancy with beneficiaries.<br>ii) Furnishing details of existing of proposed infrastructure on site and off site.<br>iii) Furnishing all relevant maps as required in the template. | 1 Job | 15,00,000/- | 15,00,000/- |
| 7 | Preparation of DPR for 1st year proposals which includes a detailed report of the project, total requirement of the infrastructure as per population, existing infrastructure, gap analysis and proposals for the need, Hydraulic designs, Structural designs, Detailed estimates for each component O&M cost proposals for Revenue raise maps as required and incorporating same in digitized maps. | % | @1.35% | @1.25% |
| 8 | Preparation of DPR for 2nd year to 5th year as detailed above. | % | 1.35% | @1.25% |

భారత ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు విజయవాడ నగరమునకు మురికివాడల రహిత నగర అభివృద్ధి ప్రణాళిక(SFCDP) తయారుచేసి ప్రభుత్వం వారి ఆమోదము కొర్కై నివేదికను త్వరితముగా సమర్పించ వలసి యున్నది. దీని కొర్కై టోపో గ్రాఫికల్ సర్వే ముందుగా చేపట్ట వలసి యున్నది. పై వివరములు మరియు ఫైనాన్షియల్ నెగోషియేషన్ లను ఉద్దేశించి టెండర్ కమిటీ వారు సదరు పనిని M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారికి అప్పగించవచ్చునని అభిప్రాయపడినారు.

ది. 8-12-2010 నాటి నోటు ఆర్డరు నందలి కమీషనరుగారి ఉత్తర్వుల ననుసరించి, M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారిని తదుపరి నెగోషియేషన్స్ కు పిలువడమైనది. తదుపరి నెగోషియేషన్స్ కొర్కై టెండరు కమిటీని ది. 06.01.2011 న జరుపబడినది. టెండరు కమిటీ మీటింగ్ నందు టెండరు కమిటీ వారు M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారిని ది. 30-11-2010 న జరపబడిన టెండరు కమిటీ మీటింగ్ నందు నిర్ణయించిన రేట్లను ఇంకను తగ్గించుటకు కోరినారు. తదనుగుణంగా M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారు DPR తయారుచేయుటకై ది. 30-11-2010 న నెగోషియేట్ చేసిన రేట్లను 1.25% నుండి 0.79% కు తగ్గించినారు. మిగిలిన అంశముల రేట్లను ది. 30-11-2010 న నెగోషియేట్ చేసిన విధముగానే ఉంచినారు.

విజయవాడ నగరమునకు మురికివాడల రహిత నగర అభివృద్ధి ప్రణాళిక(SFCDP) అత్యంత త్వరితముగా తయారుచేయవలసి ఉన్నందువలన ప్రభుత్వం వారి వద్ద ఆమోదము పెండింగ్ ఉంచుచూ, సదరు కన్సల్‌టెన్సీ పనిని M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారికి పైన తెలిపిన నెగోషియేట్ చేసిన రేట్లకు అప్పగించుటకు ఉద్దేశించడమైనది. కనుక ఈ క్రింది విషయములకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.

1. పైన వివరించిన కన్సల్‌టెన్సీ పనిని ప్రభుత్వము వారి వద్ద ఆమోదము పెండింగ్ ఉంచుచూ నెగోషియేట్ చేయబడిన రేట్లకు M/S. NCPE Infrastructure India Pvt. Ltd., Hyderabad వారికి అప్పగించుట.
2. విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ వారు తీసుకొన్న చర్యను రాటిఫై చేయుట కొర్కై ప్రభుత్వము వారి అనుమతి కొరకు లేఖ వ్రాయుటకు.

**(Rc.No.E14-143155/2010)**

9/30 - G.O.Ms.No.60, ఎడ్యుకేషను (S.E. Progs.1) డిపార్టుమెంటు, ది.25-10-2010 మరియు ప్రభుత్వ మెమో నెం.20216/ జి2/2008, ఎం.ఏ యు.డి డిపార్టుమెంటు, ది. 01-11-2010 ద్వారా సక్సెస్ ప్రోజెక్టు క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేయబడిన పోస్టుల విషయమై,

కమీషనరు మరియు డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషను, హైదరాబాదు వారి ప్రొసీడింగ్సు ఆర్.ఓ.సి నెం.4885/2005/J3, ది.10-12-2010 ద్వారా, విజయవాడ నగరపాలక సంస్థకు, క్రొత్తగా 5 (ఐదు) స్కూలు అసిస్టెంటు పోస్టులను, సబ్‌జక్టు వైజ్‌గా, ఈ క్రింద చూపిన విధముగా మంజూరు చేసినారు.

| | |
|---|---|
| 1. స్కూలు అసిస్టెంటు ( ఇంగ్లీషు ) | 1 పోస్టు. |
| 2. స్కూలు అసిస్టెంటు ( మాథ్స్ ) | 1 పోస్టు. |
| 3. స్కూలు అసిస్టెంటు ( ఫిజక్సు) | 1 పోస్టు. |
| 4. స్కూలు అసిస్టెంటు ( ఎన్.ఎస్ )<br>( బి.ఎస్ ) | 1 పోస్టు. |
| 5. స్కూలు అసిస్టెంటు ( ఎస్.ఎస్ ) | 1 పోస్టు. |

కమీషనరు మరియు డైరక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారి ఉత్తర్వులు, Roc. నెం.4885/2005/J3-2, ది.01-01-2011 ద్వారా, విజయవాడ నగరపాలక సంస్థలోని 46 ఎస్.జి.టి పోస్టులను (1) 18 హెడ్ మాస్టర్లుగా మరియు (2) 28 స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయుటకు అనుమతి లేసినారు ఉన్నట్లయితే అనే

1. <u>హెడ్ మాస్టరు పోస్టులు (18) మంజూరు చేయబడిన పాఠశాలల వివరములు</u> :

| | | |
|---|---|---|
| 1. | ఎస్.పి.ఆర్. యం.సి. హైస్కూలు, కృష్ణలంక. | 1 పోస్టు |
| 2. | పి.యం.సి హైస్కూలు, పటమటలంక. | 1 పోస్టు |
| 3. | ఎస్.కె.ఆర్.ఎం.ఆర్. యం.సి హైస్కూలు, సూర్యారావుపేట. | 1 పోస్టు |
| 4. | ఎం.కె.బేగ్ యం.సి. హైస్కూలు, అజిత్ సింగ్‌నగర్. | 1 పోస్టు |
| 5. | జి.ఎన్.ఆర్. యం.సి హైస్కూలు, రామరాజ్యనగర్. | 1 పోస్టు |
| 6. | ఏ.డి.యం.సి. హైస్కూలు, కొత్తపేట. | 1 పోస్టు |
| 7. | ఎస్.పి.ఎస్. యం.సి. హైస్కూలు, ఎల్.బి.ఎస్ నగర్. | 1 పోస్టు |
| 8. | ఎస్.ఈ.వి.ఈ.ఆర్. యం.సి. హైస్కూలు,<br>(ఎస్.బి.వి.ఎస్.ఆర్. యం.సి. హైస్కూలు), ఎన్.ఎస్.సి. బోస్ నగర్. | 1 పోస్టు |
| 9. | జి.డి.ఈ.టి. యం హైస్కూలు, పటమట. | 1 పోస్టు |
| 10. | కేర్ మరియు షేర్ యం.సి. హైస్కూలు, న్యూ రాజరాజేశ్వర పేట. | 1 పోస్టు |
| 11. | డా.జెడి ఎంఎంసి హైస్కూలు, వాంబే కాలనీ. | 1 పోస్టు |
| 12. | జి.ఎస్.ఆర్ యం.సి. హైస్కూలు, ముత్యాలంపాడు. | 1 పోస్టు |
| 13. | ఆర్‌జి యం ని హైస్కూలు, రాజీవ్ నగర్. | 1 పోస్టు |
| 14. | పియం ఆర్ ఆర్ యం.సి. హైస్కూలు, కృష్ణలంక. | 1 పోస్టు |
| 15. | ఎస్‌కె ఎస్ ఆర్ యం.సి. హైస్కూలు, పూర్ణానందంపేట. | 1 పోస్టు |
| 16. | యం సి ఉర్దూ హైస్కూలు, అరండల్ పేట. | 1 పోస్టు |
| 17. | ఎస్‌ఎం ఏకె ఉర్దూ హైస్కూలు, భవానీపురం. | 1 పోస్టు |
| 18. | యం ఆలీపురం యం సి హైస్కూలు, పించిపేట. | 1 పోస్టు |

**2. స్కూలు అసిస్టెంట్లు (28 )**

| | |
|---|---|
| 1. ఇంగ్లీషు | 9 |
| 2. మాథ్స్ | 6 |
| 3. ఫిజిక్సు | 6 |
| 4. ఎన్ ఎస్/ బి.ఎస్ | 3 |
| 5. ఎస్.ఎస్ | 4 |

కమీషనరు మరియు డైరక్టరు ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాదు వారి ది.10.12.10 గల ఉత్తర్వుల ననుసరించి అదనముగా మంజూరు చేయబడిన 5 స్కూలు అసిస్టెంటు పోస్టుల వివరములను

రికార్డు చేయుటకు మరియు అర్హులైన 5 ఎస్‌జిటిలకు స్కూలు అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించుటకు కోరుచున్న ఆఫీసు సూచనను మరియు

విజయవాడ నగరపాలక సంస్థలో వున్న 46 ఎస్‌జీటి పోస్టులను 18 పోస్టులను హెడ్‌మాస్టర్లుగా మరియు 28 పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయుటకు గాను కమీషనర్ మరియు డైరక్టరాఫ్ మున్సిపల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారు 01.01.2011 గల ఉత్తర్వులను రికార్డు చేయుటకు మరియు అలా అప్‌గ్రేడ్ చేసిన పోస్టులలో అర్హులైన (18 ) స్కూలు అసిస్టెంట్లను, హెడ్‌మాస్టర్లుగా మరియు అర్హులైన (28) ఎస్‌జీటిలను వారి సీనియారిటీలో అవకతవకలను సరిచేసిన పిదప స్కూలు అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించుటకు కోరుచున్న ఆఫీసు సూచనను చదవటమైనది. (Rc.K3-35968/03)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

శ్రీ ఇ.అశోక్ మౌర్య,
మున్సిపల్ సెక్రటరీ ఇన్‌చార్జి మరియు
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి

తేది. -02-2011

ఆర్యా,

విషయము : సమావేశములు - కౌన్సిల్ సాధారణ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

డి.12-01-2011న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ ఇన్‌చార్జి

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి

డి.12-01-2011 న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/22 | ధృవపర్చడమైనది. |
| 2/23 | ఆమోదించడమైనది. |
| 3/24 | Nil. |
| 4/25 | ఆమోదించడమైనది. |
| 5/26 | ఆమోదించడమైనది. |
| 6/27 | ప్రతి టాయిలెట్‌కు బిడ్ నిర్ణయమునకు బెంచ్ మార్క్ తయారు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 7/28 | ఇరిగేషన్ శాఖ వారి అనుమతికై (N.O.C. కి) వ్రాయుటకు తీర్మానించడమైనది. |
| 8/29 | ఆమోదించడమైనది. |
| 9/30 | రికార్డు చేయుచూ ఆమోదించడమైనది. |

సం./- ఇ.అశోక్‌మౌర్య,
సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ

సం./-పీయూష్ కుమార్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ
మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.

// నకలు//

సెక్రటరీ ఇన్‌చార్జి,
నగరపాలక సంస్థ, విజయవాడ